# నిద్దర పట్టని నిశిలో... మదిలో..

'ఎప్పుడో, ఇహనో మీమీద పడతాం' అని బెదిరిస్తున్న మిలిటరీ షెడ్ల పైకప్పులు...

అర్ధరాత్రి...

వరండాలో ఆదమరిచి నిద్రపోతున్న విద్యార్థులు...

అవతల, దూరంగా, మనుష్యులు రోదిస్తున్నట్టు కూసే నక్కలు...

మెస్సులదగ్గర, చంద్రుడికేసి చూస్తూ, మోరలెత్తుకుని 'మెయొయ్యో'మని మూలిగే కుక్కలు...

యుగయుగాలుగా అనాశ్వాసితుడై ఘోషిస్తున్న సముద్రుడు...

ఒక్కణ్ణే వున్నాను గదిలో...

సహవాసులంతా వరండాలో నిద్రపోతున్నారు.

నాకు నిద్రపట్టదు.

ఈరోజే కాదు, ఏరోజూ నిద్రపట్టదు.

ఒంటిగంటవ్వాలి, అప్పుడు నిద్రపట్టాలి.

సిల్వర్ జూబిలీ చేసుకుంది యూనివర్సిటీతో పాటు, ఆ క్లాక్ టవరు. కాలానికి ముసలితనం లేదుగాని, కాలాన్ని కొలిచే గడియారానికి వృద్ధాప్యం వచ్చింది.

చికాకు పెరిగింది.

పెద్దముల్లు పన్నెండుమీదికి రాగానే గంటలు కొడుతుంది.

ఒకటి...రెండు...ఆరు...పన్నెండు.. పదమూడు.

## భాస్కరం ప్రభాకరం

అంతేమరి...గడియారం ఆగదు...

ముసలితనం దాగదు...

పద్నాలుగు...ఇరవయ్...

అబ్బ!

నా వయస్సెంత!

ఇరవయ్ ఒకటి...ఇరవయ్ తొమ్మిది..

విసుక్కున్నట్టు, గొణిగినట్టు, మూలిగినట్టు, సాధిస్తున్నట్టు...

కునుకుతున్న గడియారం గంటలు కొట్టడం మానదు.

ముప్ఫయ్ ... నలభయ్ ... ఏభయ్... అరవయ్...

అరవయ్ఒకటికో, అరవయ్ రెండుకో.. గంటలు కొట్టడం మానుతుంది.

గడియారం ఆగదు.

ఫిజిక్సు లీడర్ "ఒక నిముషంసేపు అల్లా గంటలు కొడుతుంది అప్పుడప్పుడు. అది దాని మిస్టేక్" అంటాడు.

నే నంటాను "వృద్ధాప్యం" అని.

గొణుగుతుంటూ, సణుగుతుంటూ, తనపని తను చేసుకుపోతుంది. స్నానాల గదుల దగ్గర నీళ్లందించే ముసలితాతలాగ.

పాపం దానికి విసుగులేదు...ఈ జీవితం, ...ఈ వాల్తేరుకొండలూ దానికి అలవాటయిపోయాయి.

విక్రమదేవవర్మకి విసుగులేదు...

అక్కడే, ఆ హాలంతటి ఎత్తు చప్టాలో...


ఓంతత్ సత్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి



"మేల్మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్ఠురోగ నివారిణి

భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు

పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి

మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

సల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమ్మిర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, సూతక వ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్లచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, శిర్మశస్త్రం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దుర్నీరు వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

శ్రీ పరమాత్మ తైలము (స్నానమునకు శ్రేష్ఠమైనది)

కండ్లు మంట, కనుచూపు తక్కువ, మెదడు ఉష్ణం, ముక్కులో రక్తము కారుట, కామాల, దగ్గు, గసదగ్గు, శ్వాసకోశమునందు గలుగు అన్ని వ్యాధులను నివృత్తి చేసి రక్తశుద్ధిని కలిగించి దేహమునకు సుఖము నిచ్చును.

★

K. T. KRISHNAMOORTHICHARAI'S
MELMAYIL MARUNDHU
For:
Blood-Purification, Constipation, Gleet, Leprosy, Gonarrhoeo, Venereal, and all kinds of Skin Diseases.

K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22, మేల్మాయిల్ పోస్టు (N. A. Dt.)

# ★ నిద్దరపట్టని నిశిలో....మదిలో.... ★

వెండి వెలుగుల ఇనపగొలుసుల బంది ఖానాలో...

దిగడానికి వీలులేనంత ఎత్తు వేదికమీద, చేతిలో పుస్తకాలతో, సముద్రం కేసి చూస్తూ నిలబడతాడు. శతవృద్ధు!

ఏటేటా విద్యార్థులు కలకలలాడుతూ చేరి, విక్రమదేవవర్మని చూస్తారు.

విక్రమదేవవర్మని చూస్తారు!

వెండిరంగుల ఇనపగొలుసులమీద చెయ్యి వేసి తల పైకెత్తి ఆయన మొహంలోనికి చూస్తారు.

వాళ్ళందరికీ ఆయన నవ్వి ఆశీర్వదిస్తు న్నట్టు కనబడతాడు కాబోలు!

మరినాకు అల్లాగే కనిపించాడు!

ఇల్లువదలి, అమ్మనీ నాన్ననీ వదలి, మొదటిసారిగా ఇక్కడికి వచ్చినపుడు బెంగటిల్లిపోయాను.

నేను ప్రేమాభిమానాలు ఎవరిదగ్గర అర్థించను? నన్నెవరు చూస్తారు? నేను భోజనం చెయ్యకపోతే తనుకూడా భోజనం మానేస్తానని నన్ను బెదిరించే అమ్మ ఇక్కడ లేదే?

ఇక్కడ నే నెవర్నీ ఎరగను.

భోజనాలకి సరిగ్గా ఎన్నిగంటలకి వెళ్ళాలో తెలియని తొలిరోజది.

"మూడేళ్ళ చదువు...గొప్ప చదువు... మామూలు బియ్యేకన్న చాలా ఉత్తమమయి నది...కుర్రాణ్ణి తప్పకుండా అక్కడికి పంపించు" అని నాన్న ప్రాణాలు కొరికిన సుబ్బయ్యతాతమీద పట్టరాని కోపం వచ్చింది.

ఉడుకుమోతుతనం కూడా వచ్చింది.

ఏడుపొచ్చి, కిందిపెదవి విరిగింది.

అప్పుడు చూశాను విక్రమదేవవర్మని.

చేతిలో పుస్తకాలతో, ...ఏదో కర్తవ్యం బోధిస్తున్నట్టు...నిశ్చలంగా నిలబడ్డ రాజర్షి విగ్రహాన్ని.

నాకు కొంత ఉపశాంతి లభించింది.

ఆయన నన్ను ఓదార్చినట్లు తోచింది. నవ్వి, ఆశీర్వదిస్తున్నట్టు కనబడ్డాడు.

ఏడేళ్ళ క్రితం సంగతి ఇది.

విక్రమదేవవర్మ, నాటినుంచీ నేటివరకూ మారలేదు.

కాని ఇప్పుడాయన్ని చూస్తే నునుపటి భావం రాదు.

కారణం లేకపోలేదు.

ఇదో జీవితం.

అంతా అదో వింత మొదటి సంవత్సరం.

రెండవ సంవత్సరం బైనండిన కార్యక్రమం.

తరవాత...రొటీన్...మొనాటనీ... డ్రడ్జరీ...మెలంకలీ...

వింత సడలుతుంది.

పరీక్షలు వస్తూంటాయి, వెడుతుంటాయి.

పై క్లాసు...ముందు తరగతి—లైబ్రరీ ...లేబరేటరీ...రూము...

ఎప్పుడేనా, వెన్నెలరాత్రిలో, నిద్దర పట్టని నేను విక్రమదేవవర్మదగ్గర కెడతాను.

టక్కుటక్కున కర్ర కొట్టుకుంటూ నడుస్తూ, నా కెదురుపడే, నామాల ముసలి నైట్ వాచర్‌ని అడగండి కావలిస్తే నిజం చెపుతున్నాను...

ఇప్పుడు నా కళ్ళకి, ఆ రాజర్షిలో, ప్రసన్న వదనం కనబడదు.

నన్ను ప్రశ్నిస్తున్నట్టు...

ఏమిటి ఈ చదువు?...ఈ విజ్ఞాన జిజ్ఞాస?...ఈ శాస్త్రపరిశోధన?

ఏ వెలుగులకీ ప్రస్థానం?


జీవితంలో నువ్వేం చెయ్యబోతున్నావు!

ఇవిగో ఈ పుస్తకాలు, విజ్ఞాన భాండాగారాలు!

ప్రపంచంలో వీటిని ఎల్లా వుపయోగిస్తావు?

ఇదేనా నువ్వు ఇక్కడనుంచి తీసుకెడుతున్న విజ్ఞానం?

నీ జేబులో రేపు దమ్మిడీ వుండదు.


శుద్ధత కేవలము ప్రకృతి వరప్రసాదము మాత్రము కాదు. అతి మానవ యత్నముతో కూడ లభించ గలదు. డాల్డా ప్రభుత్వ నిర్ణీతములకు తగినట్లు మొదటినుండి చివరివరకు చేతి స్పర్శ లేకుండా తయారయి సీలు చేయబడిన డబ్బాలలో మీకు దొరకును. దాని వలన లాభములు మీరు ఆలోచించుకోండి.

బజారు నూనెలు, వేరులతో దానిని కల్తీ చేయుటకు, అపరి శుద్ధము చేయుటకు వీలుకాదు

దాని వలన కుటుంబ ఆరోగ్యము పూర్ణ సురక్షితము — డాక్టరు అభ్యంతర లేనన్నమాట

అది అదాయకరము కూడ. ఎందువలనంటె చవక మిశ్రమములతో మీరు మోసపోరు

పూర్ణ పరిశుద్ధమైన వంటకు వాడే పాధనము

డాల్డా ఎ, డి విటమినులు కలిగినది

A TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది.

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్



# నిద్దరపట్టని నిశిలో...మదిలో...

నీ భోజనం!

నీ చదువు నీకు భోజనం పెట్టలేదూ?

భోజనం పెట్టలేని చదువునా అర్థిస్తున్నావు?

పట్టుకు ప్రాకులాడుతున్నావు?

ఏవో...ఏవేవో...జవాబు లియ్యలేని.. సవాళ్లు...ప్రశ్నలు... ప్రశ్నపరంపరలు.

నాకు భయం వేస్తుంది. తల తిరుగుతుంది.

నిరుద్యోగం అంటే నాకు భయం.

చటుక్కున కర్నూలులో లోయర్ డివిజన్ క్లర్కుగా పనిచేస్తున్న యూనివర్సిటీ సెకండ్ ఎమ్మే గుర్తుకొస్తాడు.

గుండె నీరవుతుంది.

విక్రమదేవవర్మ మొహంలోకి చూస్తాను.

ఇహ లోకంతో సంబంధంలేని రాజర్షిలా, నిశ్చలంగా, నిర్వికారంగా... భయంతో, ఆవేదనలో ... గొలుసులమీది చేతులు బిగుసుకుంటాయి.

అలిసిపోయి రూముకి తిరిగివస్తాను.

సహవాసులంతా అదమరిచి నిద్రపోతూంటారు.

నాకు నిద్రపట్టదు...

ఈరోజేకాదు, నాకు ఏరోజూ నిద్రపట్టదు...

రూమ్మేట్సు పలవరిస్తారు...

"$\frac{dy}{dx}$ డిటర్మిన్ చెయ్యకుండా ముందుకెలా వెడతావోయ్?"

అతను మాథమాటిక్సువాడు. పాపం పిచ్చివాడు. అతని బుర్రలో ఆల్ఫాబీటా గామాలు విలయతాండవం చేస్తాయి రాత్రిళ్లు.

రాత్రులే కాదు, పగల్లూ అంతే.

పుస్తకాలూ, తనూ. ఇంకేమీ అక్కర్లేదు.

, ఇంకేమీ తెలియదు కూడా!

జియాలజీ రిసర్చిస్కాలర్ పలవరిస్తాడు.

*"It is siderite. It is red. I am sure it is siderite. No doubt about it."*

ఆ సైడరైటుకునిజం తనకేమీ వేలూ లక్షలూ తేకపోయినా, శిలాజన్మవృత్తాంత కథనంలో తన కది పెద్ద సపోర్టు. పగలూ రాత్రీ దాన్ని గురించి బెంగ.

మాటలతో ఆగరు కొంతమంది, పాపం.

అర్ధరాత్రివేళ హఠాత్తుగా లేచి "అమ్మబాబోయ్" అన్న కేకతో నిశ్శబ్దాన్ని దారుణంగా చీల్చి, రోడ్డుకడ్డంగా పరుగెత్తి, ఇంజనీరు తవ్వించిన కందకాలవంటి నీరులేని కాలవలోపడి, నెత్తిమీద నెత్తురు చిందించుకునేవాడు, పాపం, ఒకవిద్యార్థి.

అప్పుడు అతనికి తెలివి వచ్చేది.

రోజూ రాత్రి రూమ్మేట్లు అతని కటువైపూ, ఇటువైపూ పడుకునేవారు, లేచి పరుగెత్తకుండా చెయ్యటానికి.

రాత్రి వచ్చేది.

అతను పరుగెత్తేవాడు. పడిపోయేవాడు.

సోమ్నాంబులిజం!

పెద్దమాట!

కాని తెల్లారితే అందరి మొహాలూ కలకలలాడతాయి.

నిద్దరలేని నాకళ్లు మండవు.

అంతా నవ్వుతారు.

కాదు, అంతా నవ్వుతాము.

బాత్‌రూములదగ్గర, మెస్సులలో, కాలేజి వరండాలలో కలకలం, కిలకిలలు..

ఎవరికేం తెలుసు?

ఆ నవ్వే మొహాల వెనక, చేసే చిన్న చిలిపి అల్లర్ల వెనక, ఆ వింతవింత అందాల అలంకరణల వెనక...

వీటన్నింటికీ అంతర్గర్భితంగా—

ఏ హృదయాల్లో ఏ అగ్నిపర్వతాలు రగులుకొని రొదచేస్తున్నాయో...

ఏ మనసులలో విషాదగాథల నల్లనినీడలు ముసురుకుంటున్నాయో

ఏ బుర్రల్లో ఆల్ఫాబీటా గామాలు కలగాపులగపు ప్రళయనాట్యం చేస్తున్నాయో...

ఆలోచనలు...

నిద్దరపట్టని నిశిలో...మదిలో... ఊహాలు...

రోజూ ఆలోచనలు

ఈరోజూ నాకు నిద్రపట్టదు.

ఈరోజేకాదు, ఏరోజూ నాకు నిద్రపట్టదు.

అందుకే ఆలోచనలు.

అందుకే నిద్రపట్టదు.

ఒంటిగంట అవ్వాలి. అప్పుడు నిద్రపట్టాలి.

అదిగో, ముసలి క్లాక్‌టవరు ఒంటిగంట అయిందని తెలుపుతూ గంటలు కొడుతోంది... ★


## నాగసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము,నిర్వీర్యత,నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ సీసా రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. &కంపెని."ఆయుర్వేదసమాజం"


పెరిదేపి-నెల్లూరు జిల్లా.

## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము: సంహాకు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము."

గోపాలపురం. తూర్పుగోదావరి.




"ఎస్ట్రెలాతో వింప బడినట్లుగా" రాత్రి సమయములో నా కళ్లు దేదీప్య మానముగా యుండును."

ఎస్ట్రెలా బ్యాటరీలు

ఎస్ట్రెలా బ్యాటరీలు తక్కువ ఖరీదులో ఎక్కువ ప్రకాశము నిచ్చి ఎక్కువ కాలము పనిచేయును.

ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్.

బొంబాయి — ఢిల్లీ — మద్రాసు — నాగపూర్ — కాన్పూరు — కలకత్తా.